GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl. No.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0459
4	Work Number	D 1227
5	Page No (From... To)	1 to 79
6	Name of the Work	ANDHRA DHATU PATAMU
7	Subject	ANDHRA DHATU

TEL. D. NO.
1227.
B. NO. 459.

75
22

~~Charles~~ Philip Brown
1826

ఆంధ్రధాతుపాఠ

This book is the Analysis of Telugu Roots, drawn up by the celebrated Patabhi Rama Sastri, late head Master of Sanscrit & Telugu in the College of Madras.

The original of this very valuable work is in the College, and I am informed that no copy except the present was ever taken.

This copy is erroneously lettered Andhra Dipica, which is a distinct work. The title correctly is Andhra Dhatu Patha — or — Series of Telugu Roots: also called Dhatu Mála: see page 4 of Mr Ellis's Note, in Campbells Grammar.

Though it pretends to investigate Telugu alone this book admits Hindustani words, as [illegible], page 31. i.e. [illegible] Attahama

[illegible stamp]
D. 1227
B. [illegible]
459

Āndhradhātupāṭam

[illegible]నాంబు — వర్తమానార్థంబునందు-

వర్ణ్ణలు [illegible]ను — అవు — ఆడు — ఆము — ఆరు — ఆరు

అది - - - - - - - - స్త్రీ-
అది - - - - - - - - అవి జడపశ్వాదులు-

ప్రక్రియ — పాడు — అనునది ధాతువు — దానిమీద చువర్ణకంబువచ్చితే — పాడుచు - -

దానిమీద — న్ అనియెడు బంధకంబువచ్చితే — పాడుచున్-

దానిమీద — ఆను — అనువర్ణ్ణవచ్చితే ——— పాడుచున్నాను-

ఉదాహరణము — నేను — పాడుచున్నాను - - - - నీవు — పాడుచున్నావు — { వాడు — / ఆమె — / బొమ్మ- }

మేము — పాడుచున్నాము — మీరుపాడుచున్నారు — వారు / బొమ్మలు

భూతార్థంబునందు - -

వర్ణ్ణలు — { ఇతి- / ఇ— } { ఇవి — ఎ — ఇమి — ఇరి — ఇరి-
ఇ— }

ఎ- జడపశ్వాదులు

ప్రక్రియ — పాడు — ఇత్ — పాడిత్ — దానిమీద-ఇనివర్ణ్ణవచ్చితే — పాడితిని -

ఉదాహరణము — నేను — { పాడితిని- / పాడితి- } నీవు- { పాడితివి - / పాడితి - } వాడుపాడె -

మేము — పాడితిమి — మీరు — పాడితిరి — { వారు — పాడిరి- / బొమ్మలు పాడె - }

ధాతువునకుపరంబుగాచువర్ణ-
చు వర్ణకంబు నకుపరంబు
గాం — న్ — అని
యను బంధకంబు —
దానిమీదవర్ణ్ణలు ——

పాడుచున్నాడు —
పాడుచున్నది ——
పాడుచున్నది ——
పాడుచున్నారు —
పాడుచున్నవి ——

ఎ వర్ణ్ణయు — ప్రథమపురుష
బహువచనంబును దక్క
మిగిలినవర్ణ్ణలుపరంబులగు
నప్పుడు — ఇత్ అనువర్ణ
కంబువచ్చును —

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

భూతార్థంబునందుప్రకారాంతరంబు

వర్ణ్ణెలు - అను - అవు - ఆఁడు - అము - అరు - అరు -
అది - - - - - - - - స్త్రీ
అది - - - - - - - - అవి - జడపశ్వాదులు

ప్రక్రియ - పాడు - ఇన్ - పాడిన్ - మీఁద - అనువర్ణ్ణెవచ్చితె - పాడినాను -

ఉదాహరణము - నేను - పాడినాను - నీవు - పాడినావు - వాఁడు - పాడినాఁడు -
ఆమె - పాడినది -
బొమ్మ - పాడినది -
మేము - పాడినాము - మీరు - పాడినారు - వారు - పాడినారు -
బొమ్మలు - పాడినవి -

ధాతువునకు పరంబుగా - ఇన్ అనువర్ణకంబు వచ్చిన - దానిమీఁద వర్ణ్ణెలు -

భవిష్యదర్థంబునందు -

వర్ణ్ణెలు - అను / అ - అవు - ఎడి - అము - అరు - అరు -
ఎడి - జడపశ్వాదులు -

ప్రక్రియ - పాడు - ఎద్ - పాడెద్ - దానిమీఁద - అనువర్ణ్ణెవచ్చితె - పాడెదను -

ఉదాహరణము - నేను - పాడెదను / పాడెద - నీవు - పాడెదవు - వాఁడు - పాడెడి -
మేము - పాడెదము - మీరు - పాడెదరు - వారు - పాడెదరు -
బొమ్మలు - పాడెదరు -

ఎడివర్ణ్ణెదప్పమిగిలినవర్ణ్ణెలు పరంబులగునప్పుడు ధాతువునకు పరంబుగా - ఎద్ - అను వర్ణకంబువచ్చును -

దీనితద్ధర్మార్థంబనికొందరందురు కావున - భవిష్యత్తద్ధర్మార్థంబని దీనిన్వ్యవహరింతురు -

తద్ధర్మార్థంబునందు -

వర్ణ్ణెలు - ఉను / ఉ - ఉవు / ఉ - + - ఉము - ఉరు - ఉరు -
+ జడపశ్వాదులు -

ప్రథమపురుషైకవచనంబునందును - జడపశ్వాదులుకర్తలగునప్పుడు - ప్రథమపురుష బహువచనంబునందును - వర్ణ్ణెలుతప్ప - వర్ణ్ణెలు పరంబులగునప్పుడు ధాతువునకు పరంబుగా ద్ - అనువర్ణకంబువచ్చును -

ప్రక్రియ - పాడు - ద్ - పాడుద్ - మీఁదయనువర్ణ్ణెవచ్చితె - పాడుదును -

ఉదాహరణము - నేను - పాడుదును / పాడుదు - నీవు - పాడుదువు / పాడుదు - వాఁడు - పాడు -
మేము - పాడుదుము - మీరు - పాడుదురు - వారు - పాడుదురు -
బొమ్మలు - పాడు - - -

వ్యతిరేకార్థంబునందు -

వర్ణ్ణెలు - అను / అ - అవు - అఁడు - అము - అరు - అరు -
అదు - - - - - - - - స్త్రీ
అదు - - - - - - - అవు - జడపశ్వాదులు - - -

ప్రక్రియ - పాడు - దీనిమీఁద - అనువర్ణ్ణెవచ్చితె - పాడను -

ఉదాహరణము - నేను - పాడను / పాడ - నీవు - పాడవు - వాఁడు - పాడఁడు -
ఆమె - పాడదు -
బొమ్మ - పాడదు -
మేము - పాడము - మీరు - పాడరు - వారు - పాడరు -
బొమ్మలు - పాడవు -

ప్రార్థనార్థంబునందు -

వర్ణ్ణెలు - ము / మీ - + ండు / ండీ - ఉదాహరణము - నీవు - పాడుము / పాడుమీ / పాడు - మీరు - పాడుండు / పాడుండీ -

ఉభయార్థంబునందు -

ఏకవచనంబునందువర్ణ్ణెలేనిప్రయోగంబుప్రాయికంబు - -

వర్ణ్ణెలు - అము / ఆము - ధాతువునకుపరంబుగా ద్ - అనువర్ణకంబువచ్చును -

ప్రక్రియ - పాడు - ద్ - అము / ఆము - పాడుదము / పాడుదాము - మనము - పాడుదము / పాడుదాము -

వ్యతిరేకప్రార్థనార్థంబునందు -

వర్ణ్ణెలు - అకుము / అకుమీ / అకు - అకుండు / అకుండీ - ప్రక్రియ - పాడు - అకుము - పాడకుము / అకుమీ - పాడకుమీ / అకు - పాడకు - పాడు అకుండు - పాడకుండు / అకుండీ - పాడకుండీ -

క్త్వా ప్రత్యయార్థంబు నందు ధాతువు కొననుండు ఉకారంబునకు ఇకారంబు వచ్చును — పాడ్ — ఇ — పాడి —
వ్యతిరేక క్త్వా ప్రత్యయార్థంబునందు — అక వర్ణకంబు వచ్చును — పాడు — అక — పాడక —
శతృ ప్రత్యయార్థంబునందు — చు వర్ణకంబు వచ్చును — పాడుచు వచ్చె —
క్త ప్రత్యయార్థంబునందును — క్తవతు ప్రత్యయార్థంబునందును —
ఇన వర్ణకంబు వచ్చును — పాడిన — {పాట / మానిసి —}
తద్ధర్మ విశేషణంబులకు — ఉ — ఎడి — ఎడు — అని వచ్చును — {పాడు — / పాడెడి — / పాడెడు —} వాఁడు —
తుముం ప్రత్యయార్థంబునందును — హేత్వర్థంబునందును — సతిసప్తమ్యర్థంబు
నందును — {గ / అంగ} — అను వర్ణకంబులు వచ్చును — {పాడఁగ / పాడ —} వచ్చె —
తుముం ప్రత్యయార్థంబునందు — ఉదాహరణంబు - - - - - - - - - - పాడుటకు వచ్చెననుట —
హేత్వర్థంబునందు — ఉదాహరణంబు - - - - - - - - - - {పాడఁగ / పాడ —} వింటి — పాడినందువల్ల వింటిననుట —
సతిసప్తమ్యర్థంబునందు — ఉదాహరణంబు - - - - - - - - - - {పాడఁగ / పాడ —} పోతి — పాడునప్పుడు పోతిననుట —

వ్యతిరేకార్థ విశేషణంబులందు — అని వర్ణకంబు వచ్చును - - - - - - - - పాడని వాఁడు
చేదర్థంబునందు — ఇతే వర్ణకంబు వచ్చును — ఇది గ్రామ్యంబని కొందరందురు - - - - - పాడితే —
భావార్థంబునందు — ట వర్ణకంబును — అడ — వర్ణకంబును వచ్చును — వాటిలోఁ — ట వర్ణకంబు —
వచ్చిన శబ్దంబు స్త్రీలింగంబు — అడ వర్ణకంబు వచ్చిన శబ్దంబు నపుంసకంబు — {పాడుట — / పాడడము —}

అను — కను — కొను — చను — తిను — మను — విను — ఇడు — చెడు — పడు — ఇగు — తగు — తెగు — దిగు — నగు —
అవు — అలు. ఉలు — ఈ ధాతువులును — వ్యతిరిక్త షష్ఠ్యర్థకంబయిన విడు ధాతువును దప్ప మిగిలిన లఘు ద్వ్యక్షర
ధాతువులును — ఈడు — ఎడు — ఈరు — ఒరు — నేరు మీలు ఈ ధాతువులును — ఊర్ ఇచ్చు సమానార్థకం
బయిన ఈడు ధాతువును — వార్చు సమానార్థకంబయిన వారు ధాతువును — కొల్చు సమానార్థకంబులయిన
ప్రేలు వేలు ధాతువులును — ఏకాక్షరంబులయిన ధాతువులును — చకారాంతంబులయిన
ధాతువులును — ఖండధాతువులను పేరుగలవి —

ఖండధాతువులకు లక్షణంబులు —

వర్తమానార్థంబునందు ధాతువునకు పరంబుగా చు చు వర్ణకంబు వచ్చు — మిగిలినది పూర్వవత్తు — —
ప్రక్రియ — గెలు — చు చు — న్ — అను — గెలుచుచున్నాను — ఇట్లు — ఈడుచుచున్నాను — మోచుచున్నాను —
అచ్ — చు చు — న్ — అను — అచ్చుచున్నాను —

భూతార్థస్థలంబును — భవిష్యదర్థస్థలంబును —

క్త్వా ప్రత్యయార్థస్థలంబును — క్త ప్రత్యయార్థస్థలంబును — క్తవతు ప్రత్య-
యార్థస్థలంబును — తద్ధర్మ విశేషణంబయిన ఎడి — ఎడు వర్ణకస్థలంబును — చేదర్థస్థలంబును —
తాలవ్యస్థలంబని పేరుగలది —
తాలవ్యస్థలంబులందు ఖండధాతువులకు పరంబుగా చ్ అనునది వచ్చును అప్పుడు ధాతువు — కొనను —
ఉకారంబుండెనేని దానికి ఇకారంబు వచ్చును — మిగిలినది పూర్వవత్తు —
ప్రక్రియ — గెలు — ఉకారంబునకు ఇకారంబు వచ్చితే — గెలి అనియయ్యె —
గెలి — చ్ — ఇత్ — ఇని — గెలిచితిని — ఇట్లు — గెలి — చ్ — ఎ — గెలిచె — గెలి — చ్ — ఇన్ — అను — గెలిచినాను —
భవిష్యదర్థంబునందు — గెలి — చ్ — ఎద్ — అను — గెలిచెదను గెలి — చ్ — ఎది — గెలిచెది —
క్త్వా ప్రత్యయార్థంబునందు ఇకారంబు వచ్చును — గెలి — చ్ — ఇ — గెలిచి —
క్త ప్రత్యయ క్తవతు ప్రత్యయార్థంబులందు — గెలి — చ్ — ఇన — గెలిచిన — {రాజ్యము / మానిసి —}
తద్ధర్మ విశేషణస్థలంబునందు — గెలి — చ్ — {ఎడి — గెలిచెడి — / ఎడు — గెలిచెడు —} వాఁడు
చేదర్థస్థలంబునందు — గెలి — చ్ — ఇతే — గెలిచితే —

ఇట్లు — ఈడిచితిని — ఈడిచె — ఈడిచినాను — ఈడిచెదను — ఈడిచెడి — ఈడిచి —
ఈడిచిన {వాడు / మానిసి} ఈడిచెడి — / ఈడిచెడు — } వాఁడు — ఈడిచితే — మోచితిని — మోచె — మోచినాను —
మోచెదను — మోచెడి — మోచి — మోచిన — {మనుంటు / మానిసి —} మోచెడి — / మోచెడు } వాఁడు — మోచితే —
అచ్చితిని — అచ్చె — అచ్చినాను — అచ్చెదను — అచ్చెడి — అచ్చి — అచ్చిన {సొమ్ము — / మానిసి} అచ్చెడి / అచ్చెడు } వాఁడు — అచ్చితే —

వర్తమానక్రియార్థస్థలంబును — తద్ధర్మక్రియార్థస్థలంబును ప్రార్థనార్థస్థలంబును — ఉభయార్థస్థలంబును —
శతృప్రత్యయార్థస్థలంబును — తద్ధర్మవిశేషణంబయిన ఉవర్ణకస్థలంబును — భావార్థ టవర్ణ
కస్థలంబును — ఉత్సృష్టలంబని పేరుగలది —

వర్తమానక్రియాప్రార్థనా శతృప్రత్యయ వ్యతిరిక్తంబులయిన ఉత్సృష్టలంబులందు — ఖండధాతువునకు
పరంబుగా చువర్ణకంబు వచ్చును — మిగిలినది పూర్వవత్తు —
ప్రక్రియ — గెలు — చు — ద్ — ఉను — గెలుచుదును — ఇది తద్ధర్మార్థంబు —
ఉభయార్థంబునందు — గెలు — చు — ద్ — ఆము — గెలుచుదాము — — — — — తద్ధర్మవిశేషణార్థంబయిన
ఉవర్ణకస్థలంబునందు — గెలు — చు — ఉ — సంధిచేత — గెలుచువాఁడు —
భావార్థటవర్ణకస్థలంబునందు — గెలు — చు — ట — గెలుచుట —
ఇట్లు — ఈడుచుదును — ఈడుచుదాము — ఈడుచువాఁడు — ఈడుచుట
మోచుదును — మోచుదాము — మోచువాఁడు — మోచుట —
అచ్చుదును — అచ్చుదాము — అచ్చువాఁడు — అచ్చుట —
శతృప్రత్యయార్థంబునందు ఖండధాతువులకు చుచు — వర్ణకంబు వచ్చును —
గెలుచుచువచ్చె — ఈడుచుచువచ్చె — మోచుచువచ్చె — అచ్చుచువచ్చె —
వ్యతిరేకార్థస్థలంబును — వ్యతిరేకప్రార్థనాస్థలంబును — వ్యతిరేకక్త్వాప్రత్య
యార్థస్థలంబును — తుమున్ ప్రత్యయాద్యర్థస్థలంబును — వ్యతిరేకార్థవిశేషణాస్థలంబును — అడవర్ణకస్థలంబును
... రానుబంధస్థలంబును — అత్సృష్టలంబని పేరుగలది —

— ఆక్షేపణ — ... — ... — ... — ... — ...
వచ్చును — అపుడు ధాతువునకు తుదను — ఉకారంబుండెనేని — దానికి — అకారంబు వైకల్పికంబుగా వ
చ్చును — మిగిలినది పూర్వవత్తు —
ప్రక్రియ — వ్యతిరేకార్థంబునందు — గెలు — వ్ — అను — గెలువను —
ఉకారంబునకు — అకారంబు వచ్చితే — — — — గెలవను —
వ్యతిరేకప్రార్థనాస్థలంబునందు — {గెలు — / గెల —} వ్ — అకుము / వ్ — అకుము — గెలువకుము / గెలవకుము }
వ్యతిరేకక్త్వాప్రత్యయార్థస్థలంబునందు — {గెలు — / గెల —} వ్ — అక — / వ్ — అక — గెలువక / గెలవక
తుమున్ ప్రత్యయార్థస్థలంబునందు — {గెలు — / గెల —} వ్ — {అఁగ / అ} {అఁగ / అ} — {గెలువఁగ / గెలువ —} {గెలవఁగ / గెలవ —}
వ్యతిరేకార్థవిశేషణాస్థలంబునందు — {గెలు — / గెల —} వ్ — అని — — / వ్ — అని — — గెలువని — / గెలవని — } వాఁడు —
అడవర్ణకస్థలంబునందు — — — — {గెలు — / గెల —} వ్ అడము — — గెలువడము / వ్ అడము — — గెలవడము
ధాత్వంతరానుబంధస్థలంబునందు — గెలు — వ్ అఁకలను — గెలువగలఁను / గెల — వ్ అఁకలను — గెలవగలఁను
ఇట్లు {ఈడువను — / ఈడవను —} ఈడువకుము / ఈడవకుము } ఈడువక / ఈడవక } ఈడువఁగ / ఈడవఁగ } ఈడువ / ఈడవ — } ఈడువని / ఈడవని } వాఁడు — — — {ఈడువడము — / ఈడవడము —}
{ఈడువగలఁను — / ఈడవగలఁను —}
మోవను — మోవకుము — మోవక — మోవఁగ — మోవ — మోవనివాఁడు — మోవడము — మోవగలఁను —
ఇచ్ — చచ్ — చాచ్ — తెచ్ — నోచ్ — వచ్ — ఏతద్వ్యతిరిక్తంబులయిన చకారాంత ఖండధాతువులకు — అ
త్సృష్టలంబులందు — చ్ — అనునది వచ్చును — మిగిలినది పూర్వవత్తు —

ప్రక్రియ — అచ్ — చ్ — అను — అచ్చను —
ఇట్లు — — అచ్చకుము — అచ్చక — అచ్చఁగ — అచ్చ — అచ్చనివాఁడు — అచ్చడము — అచ్చఁగలను —

ఎగు — ఒలు —   చెఱు — చఱు — తగు — తుడు — తెఱ — తెఱు — తొలు —   నుఱు — పర — మల — మలు —
మెడు — వగ — వగు — వల — వలు — విలు — పూ — ప్రో — ప్రో — మో — నీ — నై —
ఈడు — ఈరు — ఊడు — ఓరు — నేరు — పీలు — వేలు — ప్రేలు —
ధాతువులు వైశేషికధాతువులని పేరుగలవి —

యీ ఖండ

వైశేషిక ఖండధాతువులకు — అత్వస్థలంబునందు — చ్ — అనునది వైకల్పికంబుగ వచ్చును — అప్పుడు ధాతువునకు
తుదను — ఉకారంబుండెనేని దానికి — అకారంబు నిత్యంబుగ వచ్చును — ఒలువడము — ఒలవడము — ఒలచడము — ఇత్యాది —
ప్రార్థనార్థంబునందు — చకారాంతవ్యతిరిక్తంబులయిన ఖండధాతువులకు పరంబుగా — వు వర్ణకంబువచ్చును — అప్పుడు త్రి
యాత్యంతైన అకారంబునకు ఉకారంబువచ్చును —

ప్రక్రియ — గెలు — వు — {ము — / మీరా —} {గెలువుము — / గెలువుమీరా —} గెలు — వు {ండు — / ండి —} {గెలువుండు — / గెలువుండి —}   కఱువుము — / కఱువుండు —
మో — వు — {ము — / మీరా —} {మోవుము — / మోవుమీరా —} మో — వు {ండు — / ండి —} {మోవుండు — / మోవుండీ —}

చకారాంతంబులయిన ఖండధాతువులకు ప్రార్థనార్థంబునందు — చు వర్ణకంబువచ్చును —

ప్రక్రియ — అచ్ — చు — {ము — / మీరా —} {అచ్చుము — / అచ్చుమీరా —} అచ్ — చు {ండు — / ండి —} {అచ్చుండు — / అచ్చుండీ —}

యువర్ణాంతధాతువులకు —

వైశేషిక ఖండధాతువులకు ప్రార్థనార్థంబునందు — చు — అనునది వైకల్పికంబుగవచ్చును — {ఎగించుము — / ఎగువుము —} {ఒలుచుము — / ఒలువుము —} ఇత్యాది —
తాలవ్యస్థలంబునందు — యువర్ణాంతధాతువులకు — పరంబుగా — సు అనునది వచ్చును — అప్పుడు యువర్ణంబున
కులోపంబువచ్చును —

ప్రక్రియ — చేయు — స్ — ఇత్ — ఇని — యువర్ణంబునకు లోపమయితే — చేసితిని —

ఇట్లు — చేసె — చెసినాను — చెసెదను — చేసెది — చేసి — చేసిన — {వని / వాఁడు} {చేసెడి / చేసెడు} వాఁడు — చేసితే —

కొనుధాతువును బంధకస్థలంబునందును — ఈకార్యంబువచ్చును — చేసుకొనుచున్నాను —

తద్ధర్మ ప్రథమపురుషైకవచనస్థలంబునందును — భావార్థక టువర్ణకంబు — పరంబగునప్పుడును — ఈ
కార్యంబు వైకల్పికంబుగా వచ్చునని — కొందరందురు — {చేయు — / చేసు —} చెయుటు — / చెసుట —

[illegible]

ఇంచువర్ణాంతధాతువులకు — అత్వస్థలంబులందును — ఉత్వస్థలంబులందు
— ఇంచులోనుండునట్టి చకారంబునకు పకారంబువచ్చును —

ప్రక్రియ — వ్యతిరేకార్థంబునందు — అక్షరించు — అను — చకారంబునకు పకారంబువచ్చితే — అక్షరింపు —
అను — అక్షరింపను —

ఇట్లు — అక్షరింపకుము — అక్షరింపక — అక్షరింపఁగ — అక్షరింప — అక్షరింపనివాఁడు — అక్షరింపడ
ము — అక్షరింపంగలఁను — అక్షరింపుచున్నాను — అక్షరింపుదును — అక్షరింపుము — అక్షరింపుదాము — అక్షరింపుచువచ్చె
తద్ధర్మప్రథమపురుషైకవచనస్థలంబునందును — తద్ధర్మవిశేషణస్థలంబునందును — భావార్థకటువర్ణకస్థలంబునందును
ఈకార్యంబు లేదు — వాఁడు అక్షరించు — అక్షరించువాఁడు — అక్షరించుట — అడవర్ణకస్థలంబునందును — ఈకార్యం
బు లేదని కొందరందురు — అక్షరించడము — చు — వర్ణకవ్యతిరిక్తస్థలంబునందు — ఈకార్యంబు వైకల్పికంబని యుకొందరందురు.

{అక్షరింపను — / అక్షరించను —} {అక్షరింపకుము — / అక్షరించకుము —} {అక్షరింపక — / అక్షరించక —} {అక్షరింపఁగ — / అక్షరించఁగ —} అక్షరింప — / అక్షరించ —
{అక్షరింపుదును — / అక్షరించుదును —} {అక్షరింపుము — / అక్షరించుము —} అక్షరింపుదాము — / అక్షరించుదాము —

చువర్ణాంతధాతువులకు అత్వస్థలంబులందును — ప్రార్థనాస్థలంబులందును — కొన్నిటికి చకారంబునకు — వకారంబు — వైకల్పికంబు
గవచ్చును — కొన్నిటికి పకారంబువచ్చును — కొన్నిటికి రెండున్నులేదు — {ఓర్చను — / ఓర్వను —} {ఓర్చుము — / ఓర్వుము —} {తలఁచను / తలఁపను} {తలఁచుము / తలఁపుము} {ఎంచను — / ఎంచుము —}
ఇత్యాది —

ఖండధాతువులకును — యువర్ణాంతధాతువులకును — ఇంచువర్ణాంతధాతువులకును — చువర్ణాంత
ధాతువులకును — పరంబయిన — ద్ — అనువర్ణకంబునకు — త్ — అనునది వైకల్పికంబుగవచ్చును —
అప్పుడు ఖండధాతువులకు — చు — వర్ణకంబురాదు —

{గెలుచుదును / గెలుతును —} {గెలుచుదాము / గెలుతాము —} {మోచుదును / మోతును —} {మోచుదాము / మోతాము —} {ఈడుచుదును / ఈడుతును —} {ఈడుచుదాము / ఈడుతాము —}

చకారాంతంబులయిన ఖండధాతువులకు — త్ — అనునది వచ్చునప్పుడు — చకారంబునకు — తకారాదేశంబువచ్చును —

ప్రక్రియ — అచ్ — త్ — ఉను — చకారంబునకు తకారంబువచ్చితే — అత్ — త్ — ఉను — అత్తును

{అచ్చుదును / అత్తును —} {అచ్చుదాము / అత్తాము —} {వచ్చుదును — / వత్తును —} {వచ్చుదాము — / వత్తాము —} వీటిలో కొన్నింటికి భూరిప్రయోగము లేదు —

యువర్ణాంతధాతువులకు - త్ - అనునదివచ్చినపుడు - యువర్ణంబునకు లోపంబగును

చేయుదును - చేయుదాము ... చేయుదును - చేయుదాము
చేతును - చేతాము ... చేతును - చేతాము

ర్యువర్ణాంతధాతువులకు - త్ - అనునదివచ్చును - అపుడు య్యువర్ణంబునకు లోపంబగును { తయ్యుదును - తత్తును - } ఇత్యాది

ఇంచువర్ణాంతధాతువులకు - త్ - అనునది - వచ్చునపుడు - చువర్ణంబునకు - లోపంబగును { అక్కళించుదును - అక్కళింతును - } { అక్కళించుదాము - అక్కళింతాము }

చువర్ణాంతధాతువులకు చువర్ణంబునకు లోపంబగును - { ఈడ్చుదును - ఈడ్తును - } { ఈడ్చుదాము - ఈడ్తాము - }

కంఠోక్తలక్షణంబులు -

ప్రార్థనార్థంబునందును - ఆశీష్షలంబునందును -

ఇచ్ధాతువునకు - ఇయ్యి - ఈయి - ఇవ్వు - ఈవు - అనియాదేశంబులు వచ్చును

ఇయ్యుము - ఈయుము - ఇవ్వుము - ఈవుము - ఇమ్ము అనియుం గలదు -	ఇయ్యుండు - ఈయుండు - ఇవ్వుండు - ఈవుండు - ఇండు అనియుం గలదు -	ఇయ్యను - ఈయను - ఇవ్వను - ఈవను - ఈకు అని యుంగలదు -	ఇయ్యకుము - ఈయకుము - ఇవ్వకుము - ఈవకుము - ఈకుము అనియుంగలదు -	ఇయ్యకుండు - ఈయకుండు - ఇవ్వకుండు - ఈవకుండు - ఈకుండు అనియుంగలదు
ఇయ్యక - ఈయక - ఇవ్వక - ఈవక - ఈక అనియుం గలదు -	ఇయ్యఁగ - ఈయఁగ - ఇవ్వఁగ - ఈవఁగ - ఈఁగ అనియుం గలదు -	ఇయ్య - ఈయ - ఇవ్వ - ఈవ - ఈ అనియుం గలదు -	ఇయ్యని - ఈయని - ఇవ్వని - ఈవని - ఈనివాఁడు అని యుంగలదు - వాఁడు	ఇయ్యడము - ఈయడము - ఇవ్వడము - ఈవడము - ఇయ్యఁ ఈయఁ ఇవ్వఁ ఈవఁ } గలను ఈఁగలను అనియుం గలదు

చచ్ధాతువునకు - చావు - అనియాదేశము వచ్చును - - - చావుము - చావుండు -

చావను - - - చావకుము - చాకుము అనియుంగలదు -	చావకుండు - చాకుండు అనియుంగలదు -	చావక - చాక అని యుంగలదు -	చావఁగ - చాఁగ అని యుంగలదు -	చావ - చా అనియుం గలదు -

చావనివాఁడు - చావడము - చావఁగలను - చాఁగలను అని యుంగలదు -

కంఠోక్తలక్షణంబులు - ప్రార్థనార్థంబునందును - ఆశీష్షలంబునందును -

చారుధాతువునకు - చారు అనియాదేశము వచ్చును - ఇదివైకల్పికంబని కొందరందురు -

{ చాఱ్చుము - చారుము - } { చాఱ్చుండు - చారుండు } { చాఱ్చను - చారను } { చాఱ్చకుము - చారకుము - } { చాఱ్చకుండు - చారకుండు } { చాఱ్చక - చారక - } ఇత్యాది -

తెచ్ధాతువునకు ప్రార్థనార్థంబునందు - తెమ్ము - తెండు - అనిరూపంబులు -

ఆశీష్షలంబునందు - తే - అనియాదేశంబు వచ్చును - అత్వంబునకు లోపము వచ్చును -

ప్రక్రియ - తే - అను - అత్వంబునకు లోపంబువచ్చుతే - తేను - ఇట్లు - తేకుము - తేకుండు - - తేక -

తేఁగ - తే - తేనివాఁడు - తేఁగలను - భావార్థమున - తేవడము - అనిరూపము -

నాచ్ధాతువునకు ప్రార్థనార్థంబునందు ప్రయోగములేదు - ఆశీష్షలంబునందు -

నావు - నావు - అనియాదేశములు వచ్చును - నావి అనియనాదేశములుగలదు - అపుడు - అత్వంబునకు లోపంబువచ్చును -

నావుదు - నావదు - నాదు - ... నావకుము - నావకుము - నాకుము - ... ఇత్యాది - భావార్థమున - నావడము - నావడము -

తేధాతువునకు ప్రార్థనార్థంబునందు రూపంబులు - { తేవుము - తెమ్ము - తే - } తేవుండు - తేండు -

వచ్ధాతువునకు - ప్రార్థనార్థంబునందు - { రమ్ము - రా - } రండు - అనిరూపంబులు -

ఆశీష్షలంబునందు - రా అనియాదేశము వచ్చును - అపుడు - అత్వంబునకు లోపము వచ్చును -

రాను - రాకుము - రాకుండు - రాక - రాఁగ - రా - రానివాఁడు - రాఁగలను -

భావార్థంబునందు రావడము - అనిరూపము -

చూచుధాతువునకు - ప్రార్థనార్థంబునందును - ఆశీష్షలంబునందును - చూడు - అనియాదేశంబు వచ్చును - చూడుము - చూడుండు - చూడను - చూడకుము - చూడకుండు - ఇత్యాది -

తెంచువర్ణాంతంబులయిన ధాతువులకు - ప్రార్థనార్థంబునందు - తెమ్ము - తెండు - అనివైకల్పికంబుగా వచ్చును - { ఏతెంచుము - ఏతెమ్ము - } { ఏతెంచుండు - ఏతెండు - } ఆశీష్షలంబులందు - తెంచు అను దానికి వైకల్పికంబుగ -

తేరు - అనివచ్చును { ఏతెంచను - ఏతేరను - } { ఏతెంచకుము - ఏతేరకుము - } ఇత్యాది

దెంచువర్ణాంతంబులయిన ధాతువులకు ప్రార్థనార్థబునందు - దెమ్ము - దెండు - అనివైకల్పికంబుగవచ్చును -
ఏగుదెంచుము / ఏగుదెమ్ము - } ఏగుదెంచుండు - / ఎగుదెండు - } - అత్యర్థలంబులందు దెంచు స్థానంబునందు - దేరు - అనివచ్చును -
ఏగుదెంచను / ఏగుదేరను - } ఏగుదెంచకుము - / ఏగుదేరకుము - } - ఇత్యాది - తెమ్ము మొదలయిన రాజ్యంబులు నిత్యంబులనికొందరందురు -
కొనుధాతువునకు - కొనువర్ణాంతంబయిన ధాతువునకును - ప్రార్థనార్థంబునందు -
కొమ్ము - కొండు - అనివైకల్పికంబుగ రూపంబులువచ్చును - { కొనుము / కొమ్ము - } కొనుండు - / కొండు -
{ అందుకొనుము - / అందుకొమ్ము - } { అందుకొనుండు - / అందుకొండు - }
అందుకొ అనియుంగలదు -
కొనువర్ణాంతంబు లయినధాతువులకు అత్యర్థలంబునందు - కో - అనియాదేశంబువైకల్పికంబుగవచ్చును - అప్పుడు - అత్వంబునకు లోపంబువచ్చును -
{ అందుకొనను / అందుకోను - } { అందుకొనకుము - / అందుకోకుము - } ఇత్యాది - భావార్థంబున - { అందుకొనడము - / అందుకోవడము - } అనిరూపంబు -
క్త్వాప్రత్యయార్థంబునందు -
కొను - అనుదానికి - క - అనివైకల్పికంబుగవచ్చును - { అందుకొని / అందుక - }
అవుధాతువునకు ప్రార్థనార్థంబునందు రూపంబులు - { అవుము / అగుము / రమ్ము - / రా - } { అవుండు - / అగుండు - / రండు / కండు - }
అత్యర్థలంబులందు - అవుధాతువునకు - కా - అనియాదేశంబువచ్చును - అప్పుడు - అత్వంబునకు లోపంబగును -
కాను - కాకుము - కాక - కాఁగ - కా - కానివాఁడు - కాఁగలను - భావార్థంబునందు - కావడము -
ఇకారంబు పరంబగునప్పుడు - అంక్ - అని - యాదేశమువచ్చును - అంక్ - ఇత్ - ఇని - అయితిని -
అయితిని - అయితివి - అయితిమి - అయితిరి - అయిరి - అయినాను - అయినావు -
అయినా(డు)(డు) - అయినాము - అయినారు - అయి - అయిన - { వని / వాఁడు - } అయితె -
ఈస్థలంబులందు - అయి - అనుదానికి ఐ - అనియుంగలదు -
ఐతిని - ఐతివి - ఐతిమి - ఐతిరి - ఐరి - ఐనాను - ఐనావు - ఐనాఁడు - ఐనాము - ఐనారు -
ఐ - ఐన - { వని - / వాఁడు } - ఐతె -

ఎకారంబుపరంబగునప్పుడు - అయ్యె - అనియాదేశంబువచ్చును -
అయ్యె - అయ్యెదను - అయ్యెదవు - అయ్యెడి - అయ్యెదము - అయ్యెదరు - { అయ్యెడి - / అయ్యెడు - } వాఁడు
[illegible] దేశంబు గలదని కొందరందురు - అయె -
ప్రార్థనాస్థలంబులు తప్పమిగిలిన అత్యర్థలంబులందు - అవుధాతువునకు - అగు అనియు - జా అనియు -
ఆదేశంబువైకల్పికంబుగావచ్చును -
{ అవుచున్నాను - / అగుచున్నాను - / జాచున్నాను - } { అవుదును - / అగుదుము - / జాదును - } { అవు - / అగు - / జా - } { అవుదాము - / అగుదాము - / జాదాము - } { అవుచు - / అగుచు - / జాచు - } { అవు - / అగు / జా } వాఁడు - { అవుట / అగుట / జాట - }
పోవుధాతువునకు - అాలవ్యస్థలంబులందు - వకారంబునకు యకారంబాదేశంబుగవచ్చును -
పోయితిని - పోయితివి - పోయె - పోయితిమి - పోయితిరి - పోయిరి - పాయినాను -
పోయెదను - పోయెదవు - పోయెడి - పోయెదము - పోయెదరు - పోయి - పాయినవాఁడు -
{ పోయెడి - / పోయెడు - } వాఁడు - పోయితె -
తకారంబుపరంబగునప్పుడు - యి - అనుదానికి వైకల్పికంబుగలోపముంగలదు -
పోతిని - పోతివి - పోతిమి - పోతిరి - పోతె -

ప్రార్థనార్థంబుదప్పమిగిలిన - అత్యర్థలంబులందును -

అత్యర్థలంబులందును - పోవుధాతువునందున్న వు - వర్ణంబునకు వైకల్పికంబుగలోపంబువచ్చును అత్యర్థలంబులందు - అత్వంబునకు లోపమువచ్చును - { పోవుచున్నాను / పోచున్నాను - } { పోవుదును - / పోదును - } { పోవు - / పో - } { పోవుదాము / పోదాము - } { పోవుచు / పోచు - }

తద్ధర్మవిశేషణంబయిన అవర్ణాక్షలంబునందు - పోవువాఁడు - అనియెరూపంబు -
భావార్థకవర్ణాక్షలంబునందు - పోవుట - అనియెరూపంబు

{ పోవను - / పోను - } { పోవకుము / పోకుము - } { పోవక - / పోక - } { పోవఁగ - / పోఁగ - } { పోవ - / పో - } { పోవని / పోని - } వాఁడు - { పోవఁగలను / పోఁగలను } భావార్థంబునపోవడము అనియెరూపంబు -

ప్రార్థనార్థంబునందు - { పోవుము / పోమ్ము - / పో - } { పోవుండు - / పొండు - }

అను - కను - కాను - తిను - మను - విను - ఈధాతువులకు - చువర్ణకంబును - దకారంబునుపరంబగునప్పుడు -
ధాతువుకొననున్న - ఉకారంబునకు వైకల్పికంబుగలోపంబువచ్చును -
శేషించినసకారంబున కాదేశంబుగ పూర్ణబిందువు వైకల్పికంబుగవచ్చును -
ప్రక్రియ - అను - చు - ఉకారంబునకులోపంబువచ్చితే — అ న్ - చు - నకారంబునకు పూర్ణబిందువు -
వచ్చితే - అం - చు - కానమూడురూపంబులు - { అనుచున్నాను - / అన్చున్నాను - / అంచున్నాను - } { అనుచు - / అన్చు - / అంచు - }
ఇట్లు - { అనుదును / అన్దును - / అందును } { అనుదువు - / అన్దువు - / అందువు - } { అనుదుము - / అన్దుము - / అందుము - } { అనుదురు - / అన్దురు - / అందురు - }
అందురు - అనుచోట - దకారంబునకు వైకల్పికంబుగ డకారంబువచ్చును - అండురు -
డువర్ణకంబునందున్న ఉకారంబునకు వైకల్పికంబుగలోపంబువచును - - అండ్రు -
కావున - అయిదురూపంబులు - అనుదురు - అన్దురు - అందురు - అండురు - అండ్రు -
ఉభయార్థంబునందు - అనుదాము - అన్దాము - అందాము -
భూతార్థంబునందు - చేదర్థంబునందును - నిత్ - అనుదానికి - ంట్ - అనివైకల్పికంబుగవచ్చును - ౧౮
ప్రక్రియ - అనితిని - అ - నిత్ - ఇని - ఇచట - నిత్ - అనుదానికి - ంట్ - అనివచ్చితే -
అ - ంట్ - ఇని - అంటిని - { అనితిని / అంటిని } { అనితివి / అంటివి } { అనితిమి / అంటిమి } { అనితె - / అంటె - }
భూతార్థంబునందును క్త ప్రత్యయార్థంబునందును క్తవతు ప్రత్యయార్థంబునందును - నిన్ - అనుదానికి -
న్న - అనివైకల్పికంబుగవచ్చును -
ప్రక్రియ - అనినాను - అ - నిన్ - ఆను - ఇచట - నిన్ - అనుదానికి - న్న - అనివచ్చితే
అ - న్న - ఆను - అన్నాను - { అనినాను / అన్నాను } { అనిన - / అన్న - } మాట - { అనిన - / అన్న - } వాండు -
చనుధాతువునకును - ఈకార్యముగలదు - { చనినాను - / చన్నాను - }
భావార్థకటువర్ణకంబు పరంబగునపుడు - ధాతువు కొననుండునట్టి - ఉకారంబునకువైకల్పికంబుగ
లోపంబువచ్చును - అప్పుడుశేషిం[illegible] పూర్ణబిందువు వైకల్పికంబుగవచ్చును -
అనుట - అన్ట - అంట - ఇచట అన్ట - అనుదానికి - భూరిప్రయోగములేదు - చనుధాతువునకీకార్యములేదు -

పడు - చెడు - ఇడు - ఈధాతువులకు భూతార్థంబునందును క్త ప్రత్యయార్థంబునందును - క్తవతు ప్రత్యయార్థం
బునందును - డిన్ - అనుదానికి - ్ట - అనునది వైకల్పికంబుగవచును -
ప్రక్రియ - పడినాను - ప - డిన్ - ఆను - ఇచట - డిన్ - అనుదానికి - ్ట - అనివచ్చితే -
పట్ట - ఆను పట్టాను - { పడినాను - / పట్టాను - } { చేయ బడిన - / చేయ బట్ట - } పని - { పడిన - / పట్ట - } వాండు
తగుధాతువునకు క్త ప్రత్యయార్థంబునందును - క్తవతు ప్రత్యయార్థంబునందును - గిన్ - అనుదానికి - గ్గ అని
యాదేశంబువచును -
ప్రక్రియ - - తగిన - త - గిన్ - అ - ఇచట - గిన్ - అనుదానికి - గ్గ - అనివచ్చితే - త - గ్గ - అ - తగ్గ -
{ చేయ దగిన / చేయ దగ్గ - } పని - { చేయ దగిన / చేయ దగ్గ - } వాండు -

అనువొదలయినలఘు ద్విత్వరధాతువులకు ఏకారంబుపరంబగునపుడు - దానికి పూర్వంబుగా ఇయ్
అనియాగమంబువికల్పంబుగవచ్చును - ప్రక్రియ - అనే - అన్ - ఏ - ఇచట - ఇయ్ అనియాగమంబు
వచ్చితే - అన్ - ఇయ్ - ఏ - అనియె - { అనె - / అనియె } { అనెదను - / అనియెదను } { అనెడి - / అనియెడి - } { అనెడి - / అనియెడి } వాండు - { అనెడు - / అనియెడు } వాండు -
అను - కను - కానుచను - తిను - మను - విను - ఇడు - చెడు - పడు - విడు - డిగు - దిగు - తగు - తెగు - నగు - అఊ - ఉఊ ౧౯
ఉండుధాతువునకును - ఉండువర్ణాంతధాతువునకును - భూతార్థంబునందును
క్తవతు ప్రత్యయార్థంబునందును - ండిన్ - అనుదానికి - న్న - అనియాదేశంబు వైకల్పికంబుగవచ్చును -
ప్రక్రియ - ఉండినాను - ఉ - ండిన్ - ఆను - ఇచట - ండిన్ - అనుదానికి - న్న - అనివచ్చితె
ఉ - న్న - ఆను - { ఉండినాను - / ఉన్నాను - } { ఉండిన / ఉన్న - } వాండు - { పరుండినాను / పరున్నాను - } { పరుండిన - / పరున్న - } వాండు -
{ నిలుచుండినాను - / నిలుచున్నాను - } { నిలుచుండిన / నిలుచున్న - } వాండు
ఈధాతువులందు - డిత్ - అనుదానికి - ట్ - అనివైకల్పికంబుగవచ్చును - ప్రక్రియ - ఉండితిని - ఉం - డిత్ - ఇని -
ఇచట - డిత్ - అనుదానికి - ట్ అనివచ్చితె - ఉం - ట్ - ఇని - ఉంటిని -
{ ఉండితిని - / ఉంటిని - } { ఉండితివి - / ఉంటివి - } { ఉండితిరి - / ఉంటిరి - } { ఉండిత్తె / ఉంటె - }

తద్ధర్మప్రథమపురుషైకవచనంబును - ప్రార్థనార్థంబును - తద్ధర్మవిశేషణంబును దప్పమిగిలిన ఉత్వస్థలంబులందు - ఈధాతువులకు - డు - వర్ణలోపంబగును - ఉండుచున్నాను / ఉంచున్నాను - ఉండుదును / ఉందును -
ఉండుదువు / ఉందువు - ఉండుదుము / ఉందుము - ఉండుదురు / ఉందురు - ఉండుదాము / ఉందాము - ఉండుచు / ఉంచు - ఉండుట / ఉంట -

త్ర్యక్షరధాతువులకు మధ్యమునందు - ఉకారంబుండెనేని - దానికి తాలవ్యస్థలంబులందు ఇకారంబాదేశంబుగవచ్చును - అడుగు - అడిగితిని - అడిగితివి - అడిగె - అడిగితిమి - అడిగితిరి -
అడిగిరి - అడిగినాను - అడిగెదను - అడిగెడి - అడిగి - అడిగిన - పని / వాండు - అడిగెడి / అడిగెడు } వాండు
అడిగితె - మగుడు - నిగుడు - వందురు - ఈధాతువులకీకార్యములేదు

అత్వస్థలంబులందు క్రియామధ్యంబునందున్న ఉకారంబునకు - అకారంబాదేశంబుగ వికల్పంబుగ వచ్చును - ఎగురు - ఎగరను - ఎగరకుము - ఎగరక - ఎగరంగ - ఎగరనివారు -
ఎగరడము - ఎగరంగలను ఈకార్యంబు రువర్ణాంత త్ర్యక్షరధాతువులకు నిత్యంబు
మిగిలినధాతువులకు వైకల్పికంబనికొందరందురు - అడుగను / అడగను - అడుగకుము / అడగకుము -
అడుగక / అడగక - అడుగంగ / అడగంగ - అడుగ / అడగ - అడుగని / అడగని - వాండు - అడుగడము / అడగడము -

యువర్ణాంతంబులయిన త్ర్యక్షరధాతువులందు - యువర్ణంబునకు లోపంబు - వచ్చినపుడును - సువర్ణంబువచ్చినపుడును - క్రియామధ్యంబునందున్న - ఇకారంబునకు - ఉకారంబువచును - తడియుదును / తడుతును - తడియుదువు / తడుతువు - తడియు / తడుసు -
తడియుదుము / తడుతుము - తడియుదురు / తడుతురు - తడియుదాము / తడుతాము - తడియుదము / తడుతము - తడియుట / తడుసుట - కలుసుకొనుట -

ప్రార్థనార్థంబునందు - యువర్ణాంతత్ర్యక్షరధాతువులకు - యకారస్థానంబునందు వకారంబున్ వచ్చును - అపుడు క్రియామధ్యంబునందున్న ఇకారంబునకు ఉకారంబువచ్చును - తడియుము / తడువుము - తడియుండు / తడువుండు -
అత్వస్థలంబులందును యుకారంబునకు వకారంబువచ్చును - అపుడు క్రియామధ్యంబునందున్న ఇకారంబునకు ఉకారంబును - అకారంబును వైకల్పికంబుగవచ్చును - తడియను / తడువను / తడవను - తడియకుము / తడువకుము / తడవకుము - తడియక / తడువక / తడవక - తడియంగ / తడువంగ / తడవంగ - తడియ / తడువ / తడవ -
తడియని / తడువని / తడవని - వాండు - తడియడము / తడువడము / తడవడము - తడియం / తడువం / తడవం } గలను -

చెప్పుధాతువునకు ప్రార్థనార్థైకవచనంబునందు - వైకల్పికంబుగ ద్విత్వలోపంబగును - చెప్పుము / చెపుము -

అనుబంధకంబులు

కర్మార్థంబునందు - పడుధాతువనుబంధకంబగును - పొందంబడుచున్నాను - పొందంబడితిని - ఇత్యాది -
కలుగుధాతువునకు - అస్త్యర్థంబునందు - కల - అనియాదేశమువచ్చును -
దానికి వన్నెలు - ను - వు - ండుము / డు / డు - రు - రు / స్త్రీ / వు - జడపశ్వాదులు - నేనుకలను / నేనుకల - నీవుకలవు - రాజు - కలండు - స్త్రీ - కలదు - బొమ్మ - కలదు - మేముకలము - మీరుకలరు - వారుకలరు - బొమ్మలుకలవు -
కలదు - అనునపుడు కర్త అనియం ప్రయోగింతురు - బహువ్రీహ్యర్థంబునందు కలధాతువునకు ప్రయోగంబు గలదు - ధనముగలవాండు - ఈకలధాతువు మిగిలినధాతువులతోజేరియనుబంధకంబయి భవిష్యదర్థంబును జెప్పును -
అప్పుడు వన్నెలు పూర్వవత్తు - ను - వు - డు / డు / డు - మురురు / స్త్రీ / వు - జడపశ్వాదులు - నేను పొందంగలను / పొందంగల - నీవుపొందగలవు - వాండుపొందంగలండు / ఆమె - పొందంగలదు / బొమ్మ - పొందంగలదు
మేముపొందంగలము - మీరుపొందంగలరు - వారుపొందంగలరు / బొమ్మలు - పొందంగలవు -
విశేషణంబగునపుడు - పొందంగలవాండు - అనిరూపంబు -
దీనిశక్త్యర్థకంబుగ లోకంబున వ్యవహరింతురు - పొందంగలను - పొందనోపుదుననుట - ఇపుడిది తద్ధర్మార్థంబగును -
అశక్త్యర్థంబునందు లేధాతువనుబంధకంబగును - దీనికి తద్ధర్మార్థంబునందు - ప్రయోగించునపుడు వన్నెలు - కలధాతువునకువలె - నేనుపొందలేను - నీవుపొందలేవు - వాండుపొందలేండు / ఆమెపొందలేదు / బొమ్మపొందలేదు - మేముపొందలేము - మీరుపొందలేరు - వారుపొందలేరు / బొమ్మలుపొందలేవు -
క్త్వాప్రత్యయార్థంబునందు - కవర్ణకంబు - పొందలేక - తద్ధర్మవిశేషణార్థంబునందు నివర్ణకంబు - పొందలేనివాండు -
ఇతరార్థంబులందు దీనికిప్రయోగంబులేదు -
ఇదిమరియొకధాతువుతో చేరకయుండెనేని నాస్త్యర్థంబును బోధించును - నేను లేను - నీవు లేవు - వాండు లేండు / ఆమె లేదు / బొమ్మ లేదు -
మేము లేము - మీరు లేరు - వారు లేరు / బొమ్మలు లేరు - ఇపుడిది భూతార్థంబగును -

క్త్వాప్రత్యయార్థంబునందు - లేక - తద్ధర్మవిశేషణార్థంబునందు లేనివాండు -
లేదు అనెశబ్దంబు సమస్తమయినధాతువులకును - అనుబంధకమయి - అక్రియల యొక్క అభావమును చెప్పును
నేను పొందలేదు - నీవుపొందలేదు - వాండుపొందలేదు - మేముపొందలేదు - మీరుపొందలేదు - వారుపొందలేదు
ఆమెపొందలేదు - బొమ్మపొందలేదు - బొమ్మలుపొందలేదు -

ఆత్మనేపదార్థంబునందు కొనుధాతువను బంధకంబగును - ఆత్మనేపదార్థంబనఁగా తననిమిత్తముయి చేయుటము -

అప్పుడు పూర్వధాతువు యొక్క తుదనుండునట్టి - ఉకారంబునకు వైకల్పికంబుగ ఇకారంబువచ్చును -

పొందుకొనుచున్నాను - / పొందికొనుచున్నాను -

చేసుకొనుచున్నాను - / చేసికొనుచున్నాను -

ఈయనుబంధకంబు సకర్మకధాతువులమీఁదనే వచ్చునది - అకర్మకధాతువులమీఁదనంబ్బి చాలఁను రాదు - కొన్నిచోట్లనువచ్చును

ఉండుకొనుచున్నాను - వంగుకొనుచున్నాను -

అప్రతిబంధార్థంబునందు - ఇచ్ అనే ఖండ్యధాతువను బంధకంబగును - పొందనిచ్చితిని - పొందుటకు ప్రతిబంధము

చేయనివాఁడనైతిననుట -

ఆవశ్యకార్థంబునందు వలయుధాతువను బంధకంబగును - దానితద్ధర్మభూతార్థంబులందు ప్రయోగించునప్పుడు

ఏకవచనాంతంబుగానే ప్రయోగింతురు - నేను పొందవలయును - నీవుపొందవలయును - వాఁడు పొందవలయును -

మేము పొందవలయును - మీరు - పొందవలయును - వారు పొందవలయును - వలయుననుచోట వలె అనియుం బ్రయోగింతురు -

నేను పొందవలసె - నీవు పొందవలసె - వాఁడు పొందవలసె - మేము పొందవలసె - మీరు పొందవలసె - వారు పొందవలసె -

తద్ధర్మార్థంబునందు - ఇన్ - అనునది వచ్చి దానిమీఁదనన్ని పురుషలయందు నన్ని వచనంబులయందును -

అదివర్ణకంబు వచ్చును - నేను పొందవలసినది - నీవు పొందవలసినది - వాఁడు పొందవలసినది -

మేము పొందవలసినది - మీరు పొందవలసినది - వారు పొందవలసినది - -

ఇవి భావేప్రయోగంబని చెప్పుదురు - జడపశ్వాదులు కర్తలగునప్పుడును - కర్మములగునపుడను - ఇన్ -

అనునది వచ్చునపుడు ఏకవచనంబును - బహువచనంబును గలదు

బొమ్మపొందవలసినది - / పాటపొందవలసినది -

బొమ్మలుపొందవలసినవి - / పాటలుపొందవలసినవి -

విశేషణార్థంబునందు - పొందవలయువాఁడు - పొందవలసెడివాఁడు - పొందవలసెడువాఁడు - పొందవలసినవాఁడు -

క్త్వాప్రత్యయార్థంబునందు పొందవలసి - చేదర్థంబునందు పొందవలసితే -

ఇతరార్థంబులందు దీనికి ప్రయోగంబులేదు -

దీనివ్యతిరేకార్థంబునందు - వలువదు - వలవదు - వలదు - వద్దు - అను శబ్దంబులు - అనుబంధకంబులగును -

నేను పొంద -	వలువదు / వలవదు / వలదు - / వద్దు - -	నీవు పొంద -	వలువదు - / వలవదు - / వలదు - / వద్దు - -	వాఁడు పొంద -	వలువదు - / వలవదు - / వలదు - - / వద్దు - -	మేము పొంద	వలువదు - / వలవదు - / వలదు - - / వద్దు - -	ఇత్యాది -

దీనిని - భావేప్రయోగంబని చెప్పుదురు -

పోవుధాతువు సమస్తముయినధాతువులకు ననుబంధకంబగును - ఆపోవుధాతువునకు వర్తమానప్రయోగంబు వ

చ్చెనేని భవిష్యదర్థంబును బాధించును - నేను పొందఁబోవుచున్నాను - పొందెదననుట - -

దానికి భు [illegible] ప్రయోగంబు వచ్చెనేనియు ద్యమార్థంబును జెప్పును - పొందఁబోతిని -

పొందఁబోయినాను / పొందనుద్యతుండనైతిననుట -

ప్రార్థనార్థంబునందును - అభయార్థంబునందును - క్త్వాప్రత్యయార్థంబునందును క్తప్రత్యయార్థంబునందును

క్రవతుప్రత్యయార్థంబునందును - తుముప్రత్యయార్థంబులందును - వ్యతిరేకార్థవిశేషణంబునందును -

భావార్థంబునందును - అనుబంధకంబయిన పోవుధాతువు - ఉద్యమమునే చెప్పును -

పొందఁబోవుము - పొందనుద్యతుండవుగమ్మనుట - ఇల్లు దక్కినచోటనుండె అయువలయునది -

తద్ధర్మార్థంబునందును - భవిష్యదర్థంబునందును - వ్యతిరేకార్థంబునందును - వ్యతిరేకప్రార్థనార్థంబునందును - వ్యతిరేకక్త్వా

ప్రత్యయార్థంబునందును - తద్ధర్మవిశేషంబునందును - అనుబంధకంబయిన పోవుధాతువు స్వార్థంబును -

ఉద్యమార్థంబును జెప్పును - స్వార్థంబనఁగాముదటిధాత్వర్థంబు పొందఁబోదును - పొందుదుననుట - పొందనుద్య

తుండగుదుననుట యిమున్న ఇల్లు తక్కినవాటికిం దెలియఁదగినది -

శతృప్రత్యయార్థంబునందును వర్తమానార్థంబునందువలె . భవిష్యదర్థంబునే చెప్పును

పొందఁబోవుచువచ్చె - పొందఁగలవాఁడయివచ్చెననుట - వర్తమానార్థశతృప్రత్యయార్థంబులయందును -

ఉద్యమార్థంబుగలదని కొందరందురు - పొందఁబోవుచున్నాను - పొందనుద్యతుండనగుచున్నాననుట -

పొందఁబోవుచువచ్చె - పొందనుద్యతుండగుచువచ్చెననుట - -

వ్యతిరేకార్థంబు వివక్షితంబగునపుడు - సమస్తముయినధాతువులకును వ్యతిరేకక్త్వాప్రత్యయార్థకంబయిన - అక

వర్ణకంబువచ్చి దానిమీఁద - పోవుధాతువను బంధకంబగును -

పొందకపోవుచున్నాను - పొందనివాఁడనగుచున్నాననుట - పొందకపోతిని - పొందనివాఁడనయితిననుట -

పోకపోతిని - పోనివాఁడనయితిననుట - రాకపోతిని - రానివాఁడనయితిననుట -

వ్యతిరేకార్థక్రియలమీఁద - అయ్యా - అన్న - ఓయి - అమ్మ - ఎ ఇత్యాదిశబ్దంబులను బంధకంబులయ్యెనేని -

ప్రార్థనార్థంబు చెప్పంబడును -

నీవుపొందవయ్య - - పొందవన్న పొందవోయి - పొందవమ్మ - పొందవే -

మీరుపొందరయ్య - పొందరన్న - పొందరోయి - పొందరమ్మ - పొందరె -

వీటిలో మూఁడుపురుషప్రార్థన - నాలుగవలది - స్త్రీప్రార్థన - అయుదవది - పురుషప్రార్థనయు స్త్రీప్రార్థనయు

నగుననిశాస్త్రజ్ఞులు చెప్పుదురు - అయినను - అయిదవదానికి స్త్రీప్రార్థనయందె [illegible]లౌకికవ్యవహారంబు - తఱుచుగానుండును -

ఓస పురుష ప్రార్థనయందు - ర - రా - అనువర్ణంబులను బంధకంబులగును - అప్పుడు ధాతువు
కొనసుండు నట్టి ఉకారంబునకు - అకారంబువచ్చును - ఏకవచనంబయిన వర్ణకంబునకు
లోపంబు - బహువచనంబయిన వర్ణకంబునందుండునట్టి - అచ్చుకు లోపంబు - పొందు - ర
ఉకారంబునకు అకారంబువచ్చితే - పొందర - పొందుండు - ర - వర్ణకంబునందుండునట్టి -
అచ్చుకు లోపంబువచ్చితే - పొందండ్ - ర - పొందండ్రు - నీవు - పొందర / పొందరా   మీరు - పొందండ్రు / పొందండ్రా -

యుక్తార్థంబునందు వచ్చు శబ్దంబు - అనుబంధకంబగును - నీవిప్పుడు పొందవచ్చు - నీవు -
ఇప్పుడు పొందుట యుక్తమనుట -
అయుక్తార్థంబునందు - రాదు శబ్దంబును బంధకంబగును - నీవిప్పుడు పొందరాదు - నీవు
ఇప్పుడు పొందుట యుక్తముగాదనుట -

౧౨

ణిజర్థంబు

ణిజర్థంబునందు ధాతువులకు పరంబుగా ఇంచు వర్ణకంబువచ్చును - పొందు - ఇంచు - పొందించు -
— ఇంచు ధాతువునకు వరుసరూపంబులు - పొందింపుచున్నాను - పొందించెదను - పొందించుదును / పొందింతును - ఇత్యాది
ఈ ఇంచు వర్ణంబున్నింటికి నిత్యముచుగా వచ్చును -
త్ర్యక్షర ధాతువుల మీద - ఇంచు వర్ణంబు వచ్చినప్పుడు - క్రియా మధ్యంబునందు ఉకారంబుండెనేని - దానికి ఇకారంబు వచ్చును
అడుగు - అడిగింపుచున్నాను - కులుకు - కులికింపుచున్నాను - కలుగు - కలిగింపుచున్నాను -
ఇది కొన్నింటికి లేదు - నిగుడు - నిగుడింపుచున్నాను - మిగుడు - మిగుడింపుచున్నాను -

గు వర్ణాంతంబులకు -

అడఁగు మొదలయిన - గు వర్ణాంతధాతువులకు ణిజర్థంబునందు - గకారస్థానంబున చకారంబును వచ్చును -
అడఁగు - అడఁగించె - అడంచె - ఇట్లు అణఁగు - అణంగు - ఊఁగు - కరఁగు - కరుగు - కలగు -
కాఁగు - క్రుంగు - కుంగు డాఁగు - దాఁగు - పెనఁగు - పెనుగు - మడఁగు - మ్రింగు - ఇత్యాది -
ఆఁగు మొదలయిన గు వర్ణాంతధాతువులకు - ణిజర్థంబునందు - గకారస్థానంబున చకారంబును - పకారంబును
వచ్చును - ఆఁగు - ఆఁచె - ఆపె - దంగు - దంచె - దంపె -   ఏఁగు - ఏఁచె - ఏఁపె -
త్రుంగు - త్రుంచె - త్రుంపె -
చిమఁగు మొదలయినవాటికి ణిజర్థంబునందు - గకారస్థానంబున - చకారంబును - పకారంబును వచ్చును - మధ్యవర్ణస్థానంబున
పూర్ణబిందువు వచ్చును - చిమఁగు - చించె - చింపె - చిరుఁగు - చించె - చింపె - తునుఁగు - తుంచె - తుంపె -
తెగు మొదలయినవాటికి - గకారస్థానంబున చకారంబును - పకారంబును వచ్చును - నడుమ - పూర్ణబిందువాగమంబుగ వచ్చును
తెగు - తెంచె - తెంపె - ఈగు - ఈగ్గు - ఈంచె - ఈంపె - దిగు - దించె - దింపె - దిగుధాతువునకు - దిగించె - దిగిచెఅనియుంగలదు
ఉడుగు మొదలయిన వాటికి గకారస్థానంబునందు పకారంబు వచ్చును - ఉడుగు - ఉడిపె - ఇట్లు - జరుగు - త్రాగు - మరగు -
మలఁగు - మలుగు - మెలఁగు - మెలుగు - మెదుగు -

చు వర్ణాంతధాతువులకు -

చు వర్ణాంతధాతువులకు ణిజర్థంబునందు - చు వర్ణస్థానంబునందు పించు వర్ణంబు వచ్చును -
ఉక్కళించు - ఉక్కళింపించె - అంగలార్చు - అంగలార్పించె - ఈడ్చు - ఈడ్పించె - ఏడ్చు - ఏడ్పించె -
ఇగుర్చు - ఇగర్పించె - ఇత్యాది -

డువర్ణాంతధాతువులకు -

ఊడుమొదలయినడువర్ణాంతధాతువులకు - ణిజర్థంబునందు - చువర్ణంబువచ్చును - ఊడు - ఊడిచె -
మాడు - మాడిచె - ప్రాండు - ప్రాండిచె - వాడు - వాడిచె - వీటికిప్రార్థనార్థంబునందును - అప్పషలంబులందును వికల్పముగ
చకారస్థానంబునందు - వకారంబువచ్చును - ఊడువుము - ఊడువుండు - అప్పషలంబులందు - డకారముమీంది ఉ
కారంబునకు అకారంబువైకల్పికంబుగవచ్చును { ఊండువను - { ఊండువకుము - ఇత్యాది
{ ఊడవను - { ఊండవకుము -

అప్పషలంబులందును డకారంబుమీంది ఉకారంబునకువైకల్పికంబుగాలోపముగ్ వచ్చును -
ఊడ్చునుచున్నాను - ఊడ్చితిని - ఊడ్చుము - ఊడ్చును - ఇత్యాది -

నువర్ణాంతధాతువులకు -

నానుమొదలయిననువర్ణాంతధాతువులకుణిజర్థంబునందు - చువర్ణాకంబును - ప్రవర్ణాకంబునువచ్చును -
అప్పుడుధాతువునందుండునట్టి ఉకారంబునకు వైకల్పికంబుగలోపంబువచ్చును - నాను - { నానిచె - నానిపె - నాన్చె - నాన్పె -

యువర్ణాంతధాతువులకు -

కలియుమొదలయినయువర్ణాంతధాతువులకు ణిజర్థంబునందు యకారస్థానంబునందు - పకారంబువచ్చును -
కలియు - కలిపె - చదియు - చదిపె - తడియు - తడిపె - ఇట్లు - నెరయు - నెరియు - నెఱియు - తెలయు - తనియు -
మడియు - పాయు - మాయు - మేయు -
కురియుమొదలయినవాటికి - యువర్ణాస్థానంబునందు - పించువర్ణంబువచ్చును - కురియు - కురిపించె -
జడియు - జడిపించె - మెఱియు - మెఱిపించె -

రు ఱు వర్ణాంతధాతువులకు -

కారుమొదలయిన రువర్ణాంతధాతువులకును - దూఱుమొదలయిన ఱువర్ణాంతధాతువులకును - ణిజర్థంబునందు -
చువర్ణాకంబువచ్చును - అప్పుడుధాతువునందున్న ఉకారంబునకు వైకల్పికంబుగలోపంబువచ్చును -
కారు - { కార్చె - కారిచె - ఇట్లు - కుదురు - కూరు - చేరు - తేరు - పారు -
దూఱు - { దూర్చె - దూఱిచె - ఇట్లు - ... - తీఱు -

మారుమొదలయినవాటికి చువర్ణాకంబును - పువర్ణాకంబునువచ్చును - ధాతువునందున్న - ఉకారంబునకు వైకల్పికంబుగ
లోపంబువచ్చును - మారు - { మార్చె - మారిచె - { మార్పె - మారిపె - { ఆఱు { ఆర్చె - ఆఱిచె - { ఆర్పె - ఆఱిపె -

---

అమరుమొదలయినవాటికిణిజర్థంబునందు - చువర్ణాకంబైనను - ఇంచువర్ణాకంబైనను వచ్చును -
అప్పుడుధాతువునందున్న ఉకారంబునకు వైకల్పికంబుగలోపంబువచ్చును - అమరు - { అమర్చె - అమరిచె - అమరించె
ఇట్లు - ఒనరు - తనరు -

లువర్ణాంతధాతువులకు

కాలుమొదలయినలువర్ణాంతధాతువులకుణిజర్థంబునందు - చువర్ణాకంబువచ్చును - ధాతువునందున ఉకారంబున
కు వైకల్పికంబుగలోపంబు - కాలు - { కాల్చె - కాలిచె - ఇట్లుంకూలు - రాలు - వాలు -

కదలుమొదలయినవాటికి - చువర్ణాకంబైనను - ఇంచువర్ణాకంబైనను వచ్చును - అప్పుడుధాతువునందున్న
ఉకారంబునకువైకల్పికంబుగలోపంబువచ్చును - కదలు - కదలు - { కదల్చె - కదలిచె - కదలించె - ఇట్లు - కదులు - తగులు - మెదలు - మెదలు
వదలు - వదులు - విడలు - విడులు - సడలు - తేలు -

ఖండధాతువులకు

నిలుమొదలయినఖండధాతువులకు ణిజర్థంబునందు - పకారంబువచ్చును - నిలు - నిలపె - ఇట్లు - పర - పఱ - మోా - తే -
ఒలుమొదలయినఖండధాతువులకు ణిజర్థంబునందు - పించువర్ణాకంబువచ్చును - అప్పుడుధాతువునందున్న ఉకారంబునకు
ఇకారంబువచ్చును - ఒలు - ఒలిపించె - ఇట్లు - కఱ - కఱు - కాలు - గెలు - చఱ - చఱు - తలఁడుడు - తాలు - నుఱు - పిలు
పొడు - మడు - మఱ - మఱు - మల - మలు - మిడు - ముడు - మొలు - వల - వలు - విడు - వెఱ - ఈడు - ఈరు - ఊడు - ఏడు
కుడుమొదలయినఖండధాతువులకుణిజర్థంబునందు - పువర్ణాకంబును - పించువర్ణాకంబును
వచ్చును - కుడు - { కుడిపె - కుడిపించె - ఇట్లు - గడు - నడు - నేరు -
ఇచ్ మొదలయినచకారాంతఖండధాతువులకుచకారస్థానంబునందు - పించువర్ణాకంబువచ్చును - ఇచ్ - ఇప్పించె
ఇట్లు - గ్రుచ్ - గుచ్ - గ్రాచ్ - తెచ్ - మెచ్ - విచ్ -
అచ్ మొదలయినచకారాంతఖండధాతువులకు - చకారస్థానంబునందు - ప్పించువర్ణాకంబువచ్చును - అచ్ - అప్పించె
ఇట్లు - ఉచ్ - ఎచ్ - కచ్ - క్రుచ్ - కుచ్ - గిచ్ - త్రుచ్ - నచ్ - రెచ్ - ప్రుచ్ - పెచ్ -

ణిజర్థంబునందు కంతోక్తలక్షణంబులు -

బిడుకుధాతువునకుణిజర్థంబునందు - బిడుపు - బిడుము - బిరుము - అనియాదేశములువచ్చును - { బిదిపె - బిదిమె - బిఱిమె
ముడుఁగు - ముణుఁగు - మునుఁగు యీమూడుధాతువులకును - ణిజర్థంబునందు - ముంచు - అనియాదేశ
మువచ్చును ——
ముంచె -

వాఁగుధాతువునకు - వాఁచు - వాయించు - అనియాదేశములువచ్చును - - - - - - { వాంచె / వాయించె }

వేఁగుధాతువునకు - భర్జనార్థమునందు - వేఁచు - వేఁయించు - - - - - - { వేఁచె - / వేయించె - }

విశ్రాంత్యర్థంబునందు - వేఁగించె -

నలుగుధాతువునకు - నలుపు - నలు - వీటిలో. నలుఅనుదానికివైశేషిక ఖండధాతువునకువలెరూపంబు - { నలిపె - / నలిచె - } { నలుపునటు / నలుచుటను - }

సాఁగుధాతువునకు ప్రసారణార్థంబునందు - సాఁచు - సాఁపు - - - - - - - - { సాఁచె - / సాఁపె - }

ఇతరార్థంబులయందు - సాగించె -

మరఁగుధాతువునకు - మరపు - మరఁగించు - - - - - - - - - - - { మరపె / మరఁగించె - }

మరుగుధాతువునకు - మరుపు - మరి-గించు - - - - - - - - - - - { మరిపె / మరిగించె }

వంగుధాతువునకు - వంచు - వాంచు - వంగిచు - - - - - - - - - - - { వంచె / వాంచె / వంగిచె }

{ త్రాగుధాతువునకు - త్రాపు - త్రాగించు - - - - - - - - - - - - - { త్రాపె / త్రాగించె }
మలుగుధాతువునకు - మలుపు - మలగించు - - - - - - - - - - - - { మలిపె / మలగించె }
ఉడుగుధాతువునకు - ఉడుపు - ఉడిగించు - - - - - - - - - - - - - } { ఉడిపె / ఉడిగించె }

పెరుగుధాతువునకు - పెంచు - - పెనుచు - - - - - - - - - - - - - { పెంచె / పెనిచె }

తిరుగుధాతువునకు - త్రిప్పు - తిప్పు - - - - - - - - - - - - { త్రిప్పె / తిప్పె }

విరుగుధాతువునకు - విరు - - - -
విఱుగుధాతువునకు - విఱు - - - - ఈరెంటికినివైశేషికఖండధాతువునకువలెరూపంబులు - - - విరిచె - / విఱిచె - { విరువుము / విరుచుము / విఱువుము / విఱుచుము }

వచ్ధాతువునకు - - రప్పించు - రావించు. - - - - - - - - - - - - { రప్పించె / రావించె }

చచ్ధాతువునకు - - చంపు - - - - - - - - - - - - - - - చంపె

నొచ్ధాతువునకు నొంచు - నొప్పించు - - - - - - - - - - - - { నొంచె - / నొప్పించె }

చొచ్ధాతువునకు - - చొనుపు - చొప్పించు - - - - - - - - - - - { చొనిపె / చొప్పించె }

చూచుధాతువునకు - - చూపు - చూపించు - - - - - - - - - - - { చూపె / చూపించె - }

నేర్చుధాతువునకు - నేర్పు - నేర్పించు - { నేర్పె / నేర్పించె }

కఱచుధాతువునకు - కఱపు - - - - కఱపె

కూర్చుధాతువునకు - కూర్చు - - - - కూర్చె

విడుధాతువునకు - విచ్చు - విప్పు - - { విచ్చె / విప్పె }

చెడుధాతువునకు - చెఱుచు - చెఱుపు - { చెఱిచె / చెఱిపె }

నిండుధాతువునకు - నించు - నింపు - నిండిచు { నించె / నింపె / నిండించె }

ఉండుధాతువునకు ఉంచు - ఉనుచు - ఉండించు { ఉంచె / ఉనిచె / ఉండిచె }

అనుధాతువునకు - అనిపించు - అనుపించు - { అనిపించె / అనుపించె }

వినుధాతువునకు - వినిపించు - వినుపించు - { వినిపించె / వినుపించె }

కర్మార్థంబునందును ఈరూపంబులుగలవు - అప్పుడు - కర్తృ పదంబుమీందతృతీయార్థంబునందు షష్ఠివచ్చును - - -

నాకు { వినిపించె / వినుపించె } నాచేతవినఁబడెననుట -

కనుధాతువునకుప్రసవార్థంబునందు కనిపించు - కనుపించు - కానిపించు - కానుపించు - కాన్పించు - అనియాదేశములు వచ్చును -
కనిపించె -
కనుపించె -
కానిపించె -
కానుపించె -
కాన్పించె -

దర్శనార్థంబునందు - కానిపించు - కానుపించు - కాన్పించుఅని యాదేశములువచ్చును - కానిపించె - కానుపించె - కాన్పించె

దర్శనార్థంబునందును ణిజర్థంబునందు - కనిపించు కనుపించు అనురూపంబులుంగలవనికొందరందురు -.

దర్శనార్థంబునందు - కర్మార్థంబునను - ఈరూపంబులు గలవు - అప్పుడుకర్తృపదంబుమీందతృతీయార్థంబునందుషష్ఠివచ్చును - నాకు -
కానిపించె -
కానుపించె -
కాన్పించె -
కనిపించె -
కనుపించె -

నాచేతకనఁబడెననుట ——

తినుధాతువునకుణిజర్థంబునందు - తినిపించు - తినుపించు - అనియాదేశములువచును - { తినిపించె - / తినుపించె - }

కొనుధాతువునకు - కొనిపించు - కొనిపించె -
క్రయముచేయించెననుట -

అలయుధాతువునకు - అలఁచు - అలయించు - అలఁచె / అలయించె

మడియుధాతువునకు - మడుపు - మడియించు - { మడిపె - - / మడియించె - }

వడియుధాతువునకు - వడుచు - వడుపు - { వడిచె / వడిపె }

ఎనయుధాతువునకు - ఎనచు - ఎనపు - { ఎనచె / ఎనపె }

తునియుధాతువునకు - తునుము - తునిమెం -

ముగియుధాతువునకు - ముగించు - ముగియించు - { ముగించె / ముగియించె }

డుల్లుధాతువునకు - డులుచు - డులుపు - { డులిచె / డులిపె }

అవుధాతువునకు - కావించు - - - కావించె

పోవుధాతువునకు - పుచ్ అనియాదేశమువచ్చును -
దానికిఅచ్ధాతువునకువలెరూపంబులు -
పుచ్చె -

ణిజర్థంబునందువిశేషలక్షణములు-

ణిజర్థంబునం దాక్షవర్ణకంబువచ్చినపిమ్మట మళ్లీణిజర్థంబు వివక్షితంబయినపుడు- పూర్వంబున- చువర్ణంబుండెనేని

దానికి పించు- అనియాదేశమువచ్చును- ఊడు- ఊడె- ఊడ్చె- ఊడ్పించె- కూడె- కూడ్చె- కూడ్పించె- చెడు

చెడె- చెడిచె- చెడిపించె- కాలు- కాలె- కాల్చె- కాల్పించె- ఇత్యాది-

పడువర్ణంబులయినధాతువులకు పడువర్ణస్థానంబునందు- పఱచు - అనియాదేశమువచ్చును-

భయపడె- భయపఱచె- అగ్గపడె- అగ్గపఱచె- ఇత్యాది-

కొనువర్ణతంబులయినధాతువులకు- కొనువర్ణస్థానంబునందు కొలుపు- అనియాదేశమువచ్చును-

పురికొనె- పురికొలిపె- మేల్కొనె- మెల్కొలిపె- ఇత్యాది-

ఆత్మనేపదార్థంబునందు - కొనుధాతువనుబంధకముగావచ్చెనేని దానికి- ఈకార్యంబురాదు-

అందుకొనె- అందుకొనఁజేసె- ఇత్యాది-

సమస్తమయినధాతువులకును ణిజర్థంబునందు- చేయుధాతువను బంధకంబగును- అప్పుడుపూర్వధాతువునకు

అష్టప్రత్యయంబులందువలెరూపంబులు- పాడు - పాడఁజేసె- మ్రొక్కు- మ్రొక్కఁజేసె- పడు- పడఁజేసె-

వచ్- రాఁజేసె- అవ్- కాఁజేసె- ఇచ్- ఇవ్వఁజేసె- ఇత్యాది-

గ్రామ్యలక్షణంబు-

వర్తమానార్థంబునందు-

చున్నా- అనుదానికి- తున్నా- తా- చా- అనిపలుకుదురు- ఉత్తమపురుషైకవచనంబునందు - ను - అనుదానికిలోపము వచ్చును-

{పాడుచున్నాను / పాడుచున్నా-} {పాడుతున్నాను / పాడుతున్నా-} {పాడుతాను / పాడుతా-} {పాడుచాను / పాడుచా-} పాడుతున్నాము - పాడుతాము - పాడుచాము - ఇత్యాది-

చ్చుచున్నా - చుచున్నా - ంపుచున్నా - యుచున్నాను - అనువానికి- స్తున్నా- స్తా- అనిపలుకుదురు

{ఇచ్చుచున్నాను- / ఇస్తున్నాను— / ఇస్తాను— } {గెలుచుచున్నాను- / గెలుస్తున్నాను- / గెలుస్తాను- -} {అక్షరింపుచున్నాను / అక్షరిస్తున్నాను- / అక్షరిస్తాను—} {చేయుచున్నాను- / చేస్తున్నాను- - / చేస్తాను - - -} ఇచ్చుచున్నాము / ఇస్తున్నాము— / ఇస్తాము - - ఇత్యాది-

చనువ్యతిరిక్తంబులయినలఘువర్ణక్షరధాతువులందు- నుచున్నాఅనుదానికి- - ఉండుధాతువునందుండుచున్నాఅనుదానికి-

ంటున్నా- అనియు- ంటా- అనియుంబలుకుదురు- {కనుచున్నాను / కంటున్నాను- / కంటాను - -} {ఉండుచున్నాను / ఉంటున్నాను - / ఉంటాను - -}

అన్నింటను ఉత్తమపురుషబహువచనంబునందు- మువర్ణస్థానంబునందు- సున్నపలుకుదురు- పాడుచున్నాం- పాడుతున్నాం- పాడుతాం

పాడుచాం- పాడుదుం- {ఇత్యాది-} పాడుదాం-

చున్న- అనుదానికి- తున్నఅనిపలుకుదురు- {పాడుచున్న / పాడుతున్న} వాఁడు

చ్చుచున్న- చుచున్న ంపుచున్న యుచున్న- - - - అనువానికిస్తున్నఅనిపలుకుదురు-

{ఇచ్చుచున్నవాఁడు / ఇస్తున్నవాఁడు.} {గెలుచుచున్నవాఁడు / గెలుస్తున్నవాఁడు-} {అక్షరింపుచున్నవాఁడు / అక్షరిస్తున్నవాఁడు-} {చేయుచున్నవాఁడు / చేస్తున్నవాఁడు —}

నుచున్న- అనుదానికిని - ండుచున్నఅనుదానికిని - ంటున్న- అనిపలుకుదురు-

{కనుచున్నవాఁడు — / కంటున్నవాఁడు —} {ఉండుచున్నవాఁడు- / ఉంటున్నవాఁడు -}

చ్చుచున్నది - చుచున్నది - ంపుచున్నది — యుచున్నది —. అనువానికి- స్తున్నది- స్తుంది- అనిపలుకుదురు

{ఇచ్చుచున్నది- / ఇస్తున్నది — / ఇస్తుంది - -} {గెలుచుచున్నది - / గెలుస్తున్నది — / గెలుస్తుంది —} {అక్షరింపుచున్నది / అక్షరిస్తున్నది - / అక్షరిస్తుంది —} {చేయుచున్నది / చేస్తున్నది - - / చేస్తుంది - -}

సుచున్నది అనుదానికి - ంచుచున్నదిఅనుదానికిని — ంటున్నది - టుంది అనిపలుకుదురు -

క నుచున్నది - ఉండుచున్నది - తున్నవిఅనుదానికి - తున్నవి - తవి - తావి - అనిపలుకుదురు - పాడుచున్నవి - పాడుతున్నవి - పాడుతవి — పాడుతావి -

కంటున్నది - ఉంటున్నది -

కంటుంది - ఉంటుంది -

స్తున్నది - చుచున్నవి -

ఇచ్చుచున్నవి - గెలుచుచున్నవి - అక్షరించుచున్నవి - చేయుచున్నవి

ఇస్తున్నవి - - గెలుస్తున్నవి - అక్షరిస్తున్నవి - చేస్తున్నవి - -

ఇస్తవి - - గెలుస్తవి - - అక్షరిస్తవి - - చేస్తవి - -

ఇస్తావి - - గెలుస్తావి - - అక్షరిస్తావి - - చేస్తావి -

సుచున్నవి - అనిదానికిని - ంచుచున్నవి అనుదానికిని - ంటున్నవి - ంటవి - ంటావి - అనిపలుకుదురు -

క నుచున్నవి - ఉండుచున్నవి - చువర్ణకంబునకు - తు - టా - తా - అనిపలుకుదురు - పాడును - పాడుతు - పాడుటా - పాడుతా - వచ్చె -

కంటున్నవి - - ఉంటున్నవి - -

కంటవి - - ఉంటవి - -

కంటావి - - ఉంటావి - -

చ్చుచు - చుచు - ంపుచు - యుచు - అనువానికి - స్తు - స్తా అనిపలుకుదురు - ఇచ్చుచు - ఇస్తు - ఇస్తా - వచ్చె - గెలుచుచు - గెలుస్తు - గెలుస్తా - వచ్చె - అక్షరింపుచు - అక్షరిస్తు - అక్షరిస్తా - వచ్చె -

చేయుచు - చేస్తు - - చేస్తా - - వచ్చె - నుచుఅనుదానికిని - ండుచు అనుదానికిని - ంటు - ంటా - అనిపలుకుదురు -

కనుచు - కంటు - కంటా - వచ్చె - ఉండుచు - ఉంటు - ఉంటా - వచ్చె -

భూతార్థంబునందు -

చ్చితే - చితే - ంచితే - సితే - అనువానికి - స్తే అనిపలుకుదురు - ఇచ్చితిని - ఇస్తిని - ఇచ్చితే - ఇస్తే - గెలిచితిని - గెలిస్తిని - గెలిచితే - గెలిస్తే -

అక్షరించితిని - అక్షరిస్తిని - అక్షరించితే - అక్షరిస్తే - చేసితిని — చేస్తిని — చేసితే - చేస్తే -

... అనుదానికి - ఆర్స్తి - అనిపలుకుదురు - పాడినాను - పాడ్యాను - పాడినాను - పాడ్యాను - ఆడినాను - ఆడ్యాను - పాడిన - పాడ్య - వాండు - ఇత్యాది -

సినా - అనుదానికి - శా - అనిపలుకుదురు - చేసినాను - చేశాను - కలిసినాను — కలిశాను — ఇత్యాది -

నది అనుదాని - ంది - అనిపలుకుదురు - పాడినది - పాడింది - ఇచ్చినది - ఇచ్చింది

భవిష్యదర్థంబునందు -

ఎద - ఎడి - వానికి - ఏ అనిపలుకుదురు - పాడెదను - పాడేను - పాడెదము - పాడేము - పాడెదవు - పాడేవు - పాడెదరు - పాడేరు - పాడెడిని - పాడేని — దీనిసంభా

వనార్థంబుగావ్యవహరింతురు -

ప్రార్థనార్థంబునందు -

అచ్చుపరంబుగానుండునప్పుడు ప్రార్థనార్థైకవచనంబునందు మువర్ణంబును - పలకరు - పాడుముచీవు - పాడునీవు -

అచ్చుపరంబగునప్పుడు ధాతువుకొననున్న ఉకారంబునకు - అకారంబునుపలుకుదురు - - పాడుమనె - పాడమనె -

వ్యతిరేకప్రార్థనార్థంబునందును - మువర్ణంబును - పలకరు - కకారంబుమీది ఉకారంబునకు అకారంబు వైకల్పికంబుగాపలుకుదురు - పాడకుము - పాడకు - పాడక - -

ప్రార్థనార్థబహువచనంబునందు - అండీయనువర్ణకంబువచ్చును - పాడుండు - పాడండి -

వ్యతిరేకప్రార్థనార్థబహువచనంబునందు - అకండీయనువర్ణకంబువచ్చును - - పాడకుండు - పాడకండీ -

ద్విరేఫరంబులయిన యువర్ణాంతధాతువులందు మొదటివర్ణములోని - అకారవ్యతిరిక్తమయిన దీర్ఘంబు - ఉండెనేని - ఆదీర్ఘంబులను

హ్రస్వములుగాఁ బలికి పయియకారంబును ద్విత్వముగాఁబలుకుదురు -

చేయుతేదు - చెయ్యతేదు - వేయుతేదు - వెయ్యతేదు - చేయకుము - చెయ్యకుము - వేయకుము - వెయ్యకుము - చేయక - చెయ్యక - వేయక - వెయ్యక - చేయుడము - చెయ్యడము - వేయుడము - వెయ్యడము -

కోయుతేదు - కొయ్యతేదు - పోయుతేదు - పొయ్యతేదు - కోయకుము - కొయ్యకుము - పోయకుము - పొయ్యకుము - కోయక - కొయ్యక - పోయక - పొయ్యక - కోయుడము - కొయ్యడము - పోయుడము - పొయ్యడము -

ఈధాతువులకు ప్రార్థనార్థైకవచనంబునందు - అచ్చుపరంబుగానప్పుడు - ఉకారంబునకు - ఇకారంబుపలుకుదురు -

అప్పుడు - ఆ - దీర్ఘంబులకు - హ్రస్వము నిత్యముగావచ్చును - యకారంబునకు ద్విత్వము మాత్రము వైకల్పికంబుగావచ్చును

చేయుము - చెయ్యి - చెయి - వేయుము - వెయ్యి - వెయి — కోయుము - కొయ్యి — కొయి — పోయుము - పొయ్యి — పొయి —

ద్విరేఫరంబులయిన యువర్ణాంతధాతువులందు మొదటివర్ణములోను - అకారంబుండెనేని ప్రార్థనార్థైకవచనంబునందు - ప్రాయుము - ప్రాయ - - ఇత్యాది -

అచ్చుపరంబుగానప్పుడు - ఉకారంబునకు - ఇకారంబునుపలుకుదురు -

ఇకారంజేనియు - ఎకారంజేనియు - ఏకారంజేనియుపరంబగునప్పుడు - సకారంబునకు శకారంబునుపలుకుదురు -

చేసి - చేశి - చేసినాను - చేశినాను - కలిసి - కలిశి - కలిసినాను - కలిశినాను - చేసెను - చేశెను - కలిసెను - కలిశెను - చేసెవాండు - చేశెవాండు - కలిసెవాండు — కలిశెవాండు —

కూర్చుండుధాతువునకు - అత్వోషలంబులందు - కూర్చొ అనియాదేశమువచ్చును - { కూర్చుండను - కూర్చొను - } { కూర్చుండకుము - కూర్చొకు - }

{ కూర్చుండక - కూర్చొక - } { కూర్చుండవచ్చెను - కూర్చొవచ్చెను - } { కూర్చుండనివాడు - కూర్చొనివాడు - } - అడవర్ణకంబునకు వకారంబునకుపూర్వాగమంబుగవచ్చును - { కూర్చుండడము - కూర్చొవడము - }

ప్రార్థనార్థైకవచనంబునందు - - కూర్చొ అనిపలుకుదురు - { కూర్చుండుము - కూర్చొ - } అచ్చుపరంబగునపుడు ఈకార్యంబుతేదు -

కూర్చ్వుండు ధాతువునకు అత్వోషలంబులందు - కూర్చ్వొ - అనియాదేశమువచ్చును - { కూర్చ్వుండను - కూర్చ్వొను - } { కూర్చ్వుండకుము - కూర్చ్వొకు - }

{ కూర్చ్వుండక - కూర్చ్వొక - } { కూర్చ్వుండవచ్చెను - కూర్చ్వొవచ్చెను - } { కూర్చ్వుండనివాడు - కూర్చ్వొనివాడు - } అడవర్ణకంబునకువకారాగమంబు - { కూర్చ్వుండడము - కూర్చ్వొవడము - }

ప్రార్థనార్థైకవచనంబునందు కూర్చ్వొ అనిపలుకుదురు - { కూర్చ్వుండుము - కూర్చ్వొ - } అచ్చుపరంబగునపుడీకార్యంబుతేదు -

తద్ధర్మవిశేషణంబులందు -

తద్ధర్మవిశేషణంబులందు - ఉ - ఎడి - ఎడు - అనువానికి - మూడింటికిని ఏ వర్ణకంబాదేశంబుగవచ్చును -

{ పాడువాడు - పాడెడివాడు - పాడెడువాడు / పాడేవాడు - }

అచ్చుపరంబగునపుడు - తద్ధర్మవిశేషణంబులకు - ఏట్ - అనువర్ణకంబువచ్చును -

{ పాడునపుడు - పాడేటపుడు - } { పాడునటువంటి - పాడేటటువంటి - } { పాడునందున - పాడేటందున - } { చేయునపుడు - చేసేటపుడు - } { చేయునటువంటి - చేసేటటువంటి - } { చేయునందున - చేసేటందున - }

తద్ధర్మవిశేషణంబులకు - అది - అవి - అనుశబ్దంబులు పరంబులగునపుడు - ఏ వర్ణకంబువచ్చును - అది - అవి -

అనుశబ్దంబులలోనుండునత్తి - అకారంబునకు లోపంబువచ్చును - { పాడునది - పాడేది - } { పాడునవి - పాడేవి - }

అవుధాతువునకు తద్ధర్మవిశేషణంబులందు - అయ్యే - అనియాదేశమువచ్చును - వర్ణకంబులుపూర్వవత్తుగానేవచ్చును -

{ అవువాడు - అయ్యేవాడు - } { అవునపుడు - అయ్యేటపుడు - } { అవునటువంటి - అయ్యేటటువంటి - } { అవునందున - అయ్యేటందున - } { అవునది - అయ్యేది - } { అవునవి - అయ్యేవి - }

పోవుధాతువునకు తద్ధర్మవిశేషణంబులందు - పొయ్యే అనియాదేశంబువచ్చును - వర్ణకంబులు పూర్వవత్తుగానె

{ పోవువాడు - పొయ్యేవాడు - } { పోవునపుడు - పొయ్యేటపుడు - } { పోవునటువంటి - పొయ్యేటటువంటి - } { పోవునందున - పొయ్యేటందున - } { పోవునది - పొయ్యేది - } { పోవునవి - పొయ్యేవి - }

ధాతువు	సంస్కృతార్థము		క్రియ	తెలుఁగు అర్థము	వర్తమానము	భూతము	భవిష్యత్తద్ధర్మము	
అక్కళించు	కుక్షినిమ్నీకరణే	స	అక్కళించడము	కడుపుపల్లముచేసె	చు	ఇత్-ఇక్	ఎద్-త్	
అగలు	విదారణే	అ	అగలడము	పగిలె	చు	ఇత్-ఇక్	ఎద్-ద్	శాస్త్రీయము
అగ్గించు	స్తుతౌ	స	అగ్గించడము	స్తుతియించె	చు	ఇత్-ఇక్	ఎద్-త్	శాస్త్రీయము
అంగలార్చు	వైవర్ణ్యరోదనె	అ	అంగలార్చడము	వైవర్ణ్యముగానుఏడ్చె	చు	ఇత్-ఇక్	ఎద్-త్	
{ అగపడు / అగుపడు }	దర్శనవిషయె	అ	{ అగపడడము / అగుపడడము }	దృశ్యమయ్యె	చు	ఇత్-డ్డి	ఎద్-ద్	{ సమాసధాతువు అగు { అగ / పడు } శా. / { అగ / అగు } అనుదానికి స్వతంత్రముగాను అర్థములేదు }
అగ్గపడు	అధీనతాప్రాప్తౌ	అ	అగ్గపడడము	అధీనత్వమును బొందె	చు	ఇత్-డ్డి	ఎద్-ద్	స { అగ్గము / అధనము } { పడడము / కావడము } శా.
అగ్గలించు	దుస్సహార్థిక్యె	అ	అగ్గలించడము	వెక్కసమయ్యె	చు	ఇత్-ఇక్	ఎద్-త్	నామధాతువు { అగ్గలము / వెక్కసము }
అచ్	{ అధమర్ణ్యె / అన్యాయదానేచ }	స	అచ్చడము	అన్యాయముగాఁ ఇచ్చె	చుచు	చిత్-చిన్	చెద్-త్	గ్రా
అంటు	{ స్పర్శే / సంశ్లేషణె / అభ్యంజనేచ }	{ స / అ / స }	అంటడము	{ తాఁకె / రంగుమొదలయినది వస్త్రాదులనంటె / అభ్యంగముసేసె }	చు	ఇత్-ఇన్	ఎద్-ద్	
{ అటుమటించు / అటుమరించు }	వంచయిత్వాపహరణె	స	{ అటుమటించడము / అటుమరించడము }	వంచించిహరించె	చు	ఇత్-ఇన్	ఎద్-త్	
